
కథ

# ఖాళీ బకెట్



వారం పదిరోజుల
దనుకుంటూ.... ఈ ఫ్లాట్
ఎక్కడికెళ్లారో ఏమో! వేగ
వచ్చేస్తే ఎంత బావుణ్ణు - పే

- పి. వెంకటేశ

తనలో తాను
ఆలోచిస్తుంది.
అపార్టుమెంట్. ఫ్లా
ఉన్నవారంత

తమ ఇంటిలోని చెత్తనంతా బకెట్‌లో పడేసి గుమ్మం బయట పెట్టడం ఆ బకేట్ల నుంచి చెత్తను ఏరి బండిలో కుమ్మ రించడం హేమ దైనందిన కార్యక్రమం. దీని వల్ల ఆమె ఏం సంపాదిస్తుంతో తెలీదు కానీ ఒక రోజు ఆమె రాకపోయిందా అపార్టుమెంట్ అంతా అల్లాడిపోతుంది.

రోజూ ఉదయం ఏడు గంటలు కాగానే ఫ్లాట్‌ల్లోని వారంతా ఆమె రాకకోసం ఎదురుచూస్తుంటారు. ఎంతవేగంగా వచ్చి తమ బకెట్ ఖాళీ చేస్తుందా అని. అందరి చూపులూ హేమపైనే ఉన్నా, ఆమె మాత్రం ఒక ఫ్లాట్ వారి కోసం పదిరోజులుగా ఆలోచిస్తోంది. వారంతా పదిరోజులుగా లేకపోవడం హేమకు ఏం తోచడం లేదు. ఎందుకు ఆమెకు ఇంత ఉత్కంఠ!


అసలు కథ ఏంటంటే ఆఫ్లాట్ వారు రోజూ వేస్ట్ బకెట్‌లో విస్కీ, బ్రాందీ బాటిళ్లు పడేస్తుంటారు. అవి రెండు కావచ్చు. పది కావచ్చు. ఆ ముందు రోజు రాత్రి వారు హేపీగా చేసుకునే డిన్నర్ బట్టే సీసాల పంట. ఆ సిసాలే హేమకు పైసలు తెచ్చిపెడుతుంటాయి. అవన్నీ ఏరుకొని షాపు ఆసామికి అమ్మితే సీసాకు రెండు మూడు రూపాయిలయినా వస్తాయి. అదే ఆమె ఉత్కంఠలోని ఆంతర్యం.

అపార్టుమెంట్‌లో ఇరవై ప్లాటులుంటాయి. ఒక్కొక్క ప్లాటు బతుకుబాగోతం వారి వేస్ట్ బకెట్టే చెబుతుంది. ఎవరి స్టైల్ వారిది. నెంబరు 400 ప్లాటు వారి వేస్ట్ బకెట్‌లో అరటి తొక్కలు, అగరుబత్తులు పుల్లలు, నూనె డబ్బాలు, కొబ్బరి పీచు ఉంటుంటాయి. 401ప్లాటు వారి బకెట్‌లో చిత్తుకాగితాలు, ఏవో రఫ్‌గా రాసిన పేపర్లు, పెన్నులు, పెన్సిళ్లు, కన్పిస్తుంటాయి. 402 ప్లాట్ వారి బకెట్‌లో పారేసిన చెత్త అంతగా ఉండదు. మరి వారి అలవాట్లు ఏమిటో. ఎప్పుడూ వారు సరిగ్గా ఉన్నట్టు కన్పించదు. 403 ప్లాట్ సంగతి చూద్దాం, పౌడర్ డబ్బాలు. స్నోసీసాలు, సెంటు బాటిల్స్, లిప్‌స్టిక్ గొట్టాలు ఉంటుంటాయి. 404 ప్లాట్ వారైతే కోడిగుడ్డు డొల్లలు. చికెన్ బోన్లు, బిస్కెట్ బ్రెడ్ ముక్కలే ఎక్కువగా పడేస్తుంటారు. ఇలా బకెట్ల కొద్దీ బతుకు సాక్ష్యాలు దొరకుతుంటాయి. ఇవన్నీ ఎలా ఉన్నా 405 ప్లాట్ పైనే ఆలోచనలు.

మరనాడు ఉదయం అపార్టుమెంట్ వరండాల్లో గుంపులు గుంపులుగా జనం. ఆడవాళ్లంతా ఏవో మాట్లాడుకుంటున్నారు. "ఎవరు ఎంత చెప్పినా విన లేదమ్మా, పాపం కొడుకులు, కోడళ్లూ నెత్తీ నోరు మొత్తుకున్నారు. అయినా వినిపించికుంటేనా?

ఆ పెద్దాయనకు ఏం లోటని? బంగారం లాంటి నలుగురు కొడుకులు, గంపెడు సంసారం, ఏళ్లంటే తలమీదకొచ్చాయి కానీ బుద్ధి ఎలా మారుతుంది? పైగా ఎంత జగమొండి!" హేమకు ఈ మాటలేవీ అర్థం కావడం లేదు. ఆ గుంపు దగ్గరికెళ్లి అడిగింది. "ఆంటీ! ఏం జరిగింది?" వెంటనే ఒకామె "ఏం జరిగిందా? జరగవలసిందే జరిగింది" అని విసుక్కుంది. మరో ఆమె కల్పించుకుని " ఈ ఫ్లాట్‌లోని పెద్దాయన ఆస్పత్రిలో ఇప్పుడే చనిపోయేడట, శవాన్ని ఇంటికి తీసుకొస్తున్నారు" అని అంది, "ఎలా చనిపోయారు?" ఉండబట్టలేక అడిగింది హేమ. "తప్పతాగి - తాగుడు ఊరు కుంటుందా అమ్మాయి!... ప్రాణాలనే తాగేస్తుంది" - ఆ పెద్దావిడ గొణుక్కుంటూ అక్కడ నుంచి వెళ్లిపోయింది.

హేమకు ఆ



పరిస్థితి అర్ధమయింది. తాను పదిరోజుల నుంచి ఏ ప్లాట్ వారికోసం ఎదురుచూస్తోందో ఆ ఇంటి పెద్దాయన చనిపోయాడన్న మాట. బతుకనే బకెట్ ఒకటి ఖాళీ అయిపోయింది. పైసలు తెచ్చే బాటిల్స్ ఆ ప్లాట్స్ బకెట్‌లో ఇక దొరక్క పోవచ్చు.

ఖాళీ బాటిల్ అమ్మితే కనీసం అర్ధ రూపాయైనా వస్తుంది. ప్రాణం పోయిన కట్టెకు ఇక 'వెలి' తప్ప వెల ఏముంటుంది? బకెట్‌లో చెత్తనంతా తీసిపారేసినట్టు, క్షణాల్లో ఈ కట్టెను ఊరవతలకు మోసుకుపోతారు. జీవనయాత్రలో అదే చివరి గమ్యస్థానం.

ఆ పెద్దాయన అంత తాగుబోతుగా మారడానికి దారితీసిన పరిస్థితులు ఎవరో చెప్పగా హేమ వింది. ఆ గాథ తన గుండెల్ని పిండేసింది. ఆ పెద్దాయన పెద్ద ఆఫీసర్‌గా పనిచేసేవాడు. ఆయన పెద్దకొడుకుపై ఎంతో మమకారం. మితిమీరిన మమకారమే కొడుకు పాలిట అపకారంగా మారింది. ఉద్యోగంలో పేరు తెచ్చుకుందామని ఆఫీస్‌కు అంకితమయిన ఆయన ఇంటి విషయంలో అంతగా పట్టించుకునే వారు కాదు. ఇది పెద్దకొడుకులో సోమరితనానికి, నిర్లక్ష్యానికి, మొండితనానికి కారణమయింది. స్కూలుకు వెళ్లేవాడు కాదు. గట్టిగా మందలిస్తే తాతగారింటికి పారిపోయేవాడు. అక్కడ కూడా ముద్దూమురిపెం తప్ప శ్రద్ధాబుద్ధులు చెప్పేవారు లేకపోయారు. పైగా పెద్దాయనను ఏమీ అనకుండా ఆ ఇంటివారు అడ్డుకునేవారు. ఇంట్లో భార్య కూడా ఈ విషయంలో కొడుకును సరైన దారిలో నడిపించలేకపోయింది. మందలింపును అవమానంగా భావించేది. కొన్నాల్లుపోతే వాడే దారిలోకి వస్తాడు అని కొడుకును ఎప్పుడూ సమర్ధించేది. ఈ సమర్ధింపు రానురానూ ఎక్కువైంది తప్ప కనువిప్పు కలిగించలేదు.

పెద్దాయన మిగతా కొడుకులు బాగానే చదువుకున్నారు. ఉద్యోగాలు చేసుకుంటున్నారు. పెద్దకొడుకు పరిస్థితి రానురానూ దారుణంగా తయారయింది. ఇంట్లో దేనికీ లోటు లేదు. కష్టపడవలసిన అవసరం లేదు. చదువు సంధ్యలకు ఏనాడో వీడ్కోలు పలికాడు. వినోదాలకు చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. చేతిలో డబ్బులుంటే చాలు వ్యసనాల పులిగా మారిపోతాడు. మత్తులో కాలం గడపడమే దిన చర్యగా అలవాటుపడ్డాడు. తండ్రి ఎంత మొత్తుకున్నా అతను వినేవాడు కాదు. దుబారా ఖర్చులు పెరిగి ఆరోగ్యం తరిగింది సరిగ్గా నిలబడలేని పరిస్థితి ఏర్పడింది. బయటకు వెళ్ళి క్షణాల్లో ఇంటికి వచ్చేసేవాడు. మందు సేవించి నిద్రపోవడంలోనే పూటలు గడిచేవి. ఇదంతా తండ్రికి తెలిసినా ఏమి చేయలేని నిస్పహాత. కళ్లెదుటే కన్నకొడుకు జీవిత కాగితం కాలిపోతున్నా ఆర్పలేక అల్లాడిపోయాడు. ఏ పని చేసినా కొడుకుపైన బెంగతో ఆ పని సవ్యంగా సాగేది కాదు. రాత్రుళ్లు నిద్రపట్టేది కాదు. కొడుకు పక్కన కూర్చొని తల తన తోడపై పెట్టుకుని బాబూ! ఎందుకమ్మా ఈ పని చేస్తున్నావు? నీ మనసులో ఏదైనా బాధ ఉంటే స్నేహితుడిలా చెప్పు" అని ఓదార్చేవాడు. కన్న కొడుకు కళ్ళ నుంచి ధారలు. ఏదో చెప్పలేని బాధ. తండ్రి విలవిల్లా డేవాడు. "నాన్నా నేనెందుకూ పనికి రాని వాడినయ్యాను. నా జీవితం చీకటయింది. నాకు చనిపోవాలని ఉంది. మరేమీ నన్ను అనకు నాన్నా"- అన్న కొడుకు మాటలకు తండ్రి గుండె క్షణక్షణం పగిలేది. వయస్సు వచ్చిన కొడుకు, పోషించవలసిన కొడుకు ఈ విధంగా రోజురోజుకూ చిక్కి శల్యమవుతుంటే ఏ తండ్రి హృదయం ఎలా స్థిమితంగా ఉండగలదు. డాక్టర్లు వద్దకు తీసుకెళ్ళాడు. సైకియా ట్రిస్టులకు చూపించాడు. అందరూ ఒకే విధంగా సలహా ఇచ్చారు. మీ అబ్బాయి తనకు తాను పరివర్తన చెందితే తప్ప ఎవరూ చేసిందేమీ లేదు సార్ అని చేతులెత్తేశారు.

ఆరోజు ఆదివారం. ఇంటివద్దనే అందరూ ఉన్నారు. పెద్ద కొడుకు కళ్ళు తెరవలేక మూలుగుతున్నాడు. కడుపులో పేగులు కాలి పోతున్నట్లు కడుపు పట్టుకుని బాధతో ముట్టుకుపోతున్నాడు. దగ్గరికి అందరూ వెళ్లారు. "నాన్నా అని పిలిచాడు. నీ ఒడిలో తలపెట్టుకుని నిద్రపోతాను నాన్నా! ఈ బాధ భరించలేక పోతున్నాను. చిన్నప్పుడు నువ్వు ఆఫీసునుంచి వస్తావని నన్ను నీ పక్కన పడుకోబెట్టి కథలు చెబుతావని ఎంతో ఆశతో చూసే వాడిని. చిన్న తనమంతా నిరాశగానే గడిచిపోయింది. చదువు సాగలేదు. ఇప్పుడు పెద్దవాడినయినా నాతో ఆనాటి పీడకలలు నీడలా వెంటాడుతున్నాయి. ఒంటరి వాడిని చేస్తున్నాయి. ఈ ఆఖరి క్షణాల్లోనయినా నన్ను నీ చేతుల మీదుగా వెళ్ల నీయవా- అన్న కొడుకు మాటలకు తండ్రి నిర్జీవమయ్యాడు. తన కళ్లముందు ఏం జరుగుతుందో తెలియకుండానే కన్న కొడుకు ప్రాణం అనంత వాయువుల్లో కలిసిపోయింది.

ఆరోజు ఆదివారం. ఇంటివద్దనే అందరూ ఉన్నారు. పెద్ద కొడుకు కళ్ళు తెరవలేక మూలుగుతున్నాడు. కడుపులో పేగులు కాలి పోతున్నట్లు కడుపు పట్టుకుని బాధతో ముట్టుకుపోతున్నాడు. దగ్గరికి అందరూ వెళ్లారు. "నాన్నా అని పిలిచాడు. నీ ఒడిలో తలపెట్టుకుని నిద్రపోతాను నాన్నా! ఈ బాధ భరించలేక పోతున్నాను. చిన్నప్పుడు నువ్వు ఆఫీసునుంచి వస్తావని నన్ను నీ పక్కన పడుకోబెట్టి కథలు చెబుతావని ఎంతో ఆశతో చూసే వాడిని.

ఆ విషాదం నుంచి కుటుంబం తేరుకోవడానికి చాలా రోజులు పట్టింది. తండ్రి మాత్రం తట్టుకోలేకపోయాడు. చేతులారా కన్న కొడుకును పోగొట్టుకున్నా నన్న బాధ అతణ్ణి దహించేది. కొడుకు మాటలు నిత్యం ధ్వనించేవి. ఆరూపం మసకగా కనిపించేది. అన్నీ మరిచిపోవాలనుకున్నాడు. ఏదైతే తన కొడుకును బలిగొందో ఆ మత్తుకు బానిసయ్యాడు. మిగతా కొడుకులు ఎంత వారించినా వినలేదు. ఈ వయస్సులో నేను ఎంతో పోగొట్టుకున్నాను.

ఇక చేసిందేమీ లేదు- అని వేదాంత ధోరణిలో సమాధానం ఇచ్చే వాడు. ఎవరూ తండ్రిని మార్చలేకపోయారు. రోజూ కొన్ని సీసాలు ఖాళీ అవుతుండేవి. పెంచి పెద్దచేసిన తండ్రిని బ్రతికించుకోవడానికి కొడుకులు ఎంత ప్రయత్నించినా మాట దక్కలేదు. పెద్దాయిన గుండెలో దీపం చివరకు కొడిగట్టింది.

రోజూ బకెట్ నిండా కనింపించే సీసాలు ఈ రోజు కనించలేదు. హేమ ఎంతో వేదన పడింది. ఆ బకెట్ ఇప్పుడు పైసలు తెచ్చి పెట్టే బకెట్‌లా కనిపించలేదు. చివరికి అంతా శూన్యం ఈ జీవితం అన్న సత్యాన్ని చాటి చెప్పే అవతారంలా సాక్షాత్కరించింది.